

# నేడు తిరుపతికి సిఎం రాక

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం తిరుపతికి రానున్నారు. శ్రీసిటి ఎండి రవి సన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరుకానున్న నేపథ్యంలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డితో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం తాజ్ హోటల్లో ఏర్పాట్లను పరిశీలించారు. సిఎం బుధవారం సాయంత్రం 5.05 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడనుంచి 5.30 గంటలకు తిరుపతి తాజ్ హోటల్‌కు చేరుకుంటారు. రవిసన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరవుతారు. సాయంత్రం 6.05 గంటలకు తిరిగి గన్నవరం బయల్దేరి వెళతారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, ఏఎస్పీ లు కులశేఖర్, విమల కుమారి, డిఎంహెచ్‌ఓ శ్రీహరి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య పాల్గొన్నారు.

# 'సర్కార్'పై అంగన్‌వా'ఢీ'

- జిల్లావ్యాప్తంగా నిరసన హోరు
- సిఐటియు, ఐఎఫ్‌టియు, కాంగ్రెస్ సంఘీభావం

**'పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్న సుప్రీంకోర్టు నిబంధనలను జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కింది.. తెలంగాణా కన్నా వేతనం ఎక్కువగా ఇస్తామని చెప్పిన హామీ ఏమయ్యింది..? రిటైర్మెంట్ అనంతరం రూ.5 లక్షలు గ్రాడ్యుటీ ఇవ్వాలి.. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి.. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి..' అంటూ అంగన్‌వాడీలు సర్కార్‌పై ధ్వజమెత్తారు.. అర్హులైన హెల్పర్లను వర్కర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నినదించారు.. సర్కార్ స్పందించేవరకూ సమ్మె ఆగదని ఉద్ఘాటించారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన హోరెత్తింది..**

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం**

**చర్చలు ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం**

**తిరుపతిలో..** పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం అంగన్‌వాడీ కార్మికుల నిరవధిక సమ్మె శిబిరంలో వందలాదిమంది అంగన్‌వాడీలు యూనిఫాంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీలపట్ల జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి దారుణంగా ఉందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి విమర్శించారు. సోమవారం సిఎస్ జవహర్‌రెడ్డితో జరిగిన చర్చలు ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమన్నారు. ఎంఎల్‌ఎలు, ఎంపిలు, మంత్రులు, ముఖ్యమంత్రి నెలకు లక్షల జీతాలు తీసుకుంటూ, మరణించేంత వరకూ పెన్షన్ పొందే సౌకర్యం కలిగి ఉంటూ అంగన్‌వాడీలు మాత్రం చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో జీవించమని చెప్పడాన్ని దుయ్యబట్టారు. యాప్‌ల పేరిట, ప్రభుత్వ పథకాల అమలు పేరుతో తీవ్రమైన పనిభారం మోపడాన్ని గుర్తు చేశారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించేంత వరకూ నిరవధిక సమ్మె ఆగదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.హరిక్రిష్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీల కష్టాన్ని అర్థం చేసుకోకుండా ప్రభుత్వ పథకాలను రద్దు చేయడం అర్థం లేని చర్యని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి కె.వేణుగోపాల్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఆర్.లక్ష్మి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జయంతి, సిఐటియు నాయకులు మునిరాజ, ఎపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.హేమలత, ఎఐటియుసి నేత ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, అంగన్‌వాడీ యూనియన్ నేతలు నాగరాజమ్మ, ప్రియదర్శిని, జయప్రభ, వరలక్ష్మి, సుజాత, శ్రీదేవి, శారద, అమర, గంగాభవాని, అరుణ, నాగరత్న పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తిలో..** ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్‌టియు సంయుక్త ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెకు దిగారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, నేతలు పెనగడం గురవయ్య, అంగన్‌వాడీలు రేవతి, పుష్ప, సౌజన్య, భారతి పాల్గొన్నారు.

**ప్రభుత్వ వైఫల్యం వల్లే సమ్మె**

**సత్యవేడులో..** ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసు ఆవరణలో అంగన్‌వాడీల నిరసనకు సిఐటియు డివిజన్ నాయకులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు అనేక దఫాలు వినతిపత్రాలు ఇచ్చినా, నిరసన తెలియజేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు. సమ్మె జరగడానికి ప్రధాన కారణం ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. 2017 నుంచి టిఎ, డిఎ పెండింగ్ బిల్లులు ఇవ్వాలన్నారు. సమ్మెలో నిర్మల, శాంతి, ఇందిర, భువన, కాంతమ్మ, సుభాషిణి, అనూష, ప్రమీల పాల్గొన్నారు.

**నాణ్యమైన పౌష్టికాహారం ఇవ్వాలి**

**పిచ్చాటూరులో...** ఐసిడిఎస్‌ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మెకు రైతుసంఘం అధ్యక్షులు దాసరి జనార్ధన్ సంఘీభావం ప్రకటించారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఇంద్రాణి, కృష్ణవేణి, విజయలక్ష్మి, సావిత్రి, విజయకుమారి, వీరమ్మ, కల్యాణి, పూర్ణమ్మ, ప్రమీల, నాగభూషణమ్మ, భారతి, ప్రమీల, పద్మ, సిఐటియు నాయకులు నాగలాపురం నాగరాజు, జె.రామచంద్రారెడ్డి, ఆర్.మురగేష్, ఆర్.మునిశంకర్ పాల్గొన్నారు.

**రిటైర్మెంట్ వయస్సు 62కు పెంచాలి**

**బిఎన్‌కండ్రిగలో..** ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సర్వీసులో ఉండగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చనిపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తూ బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ వయస్సు 62కు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. శోభ, కె.సుదర్శన నాయకత్వం వహించారు.

**ఆర్డీవోకు వినతి**

**గూడూరు టౌన్‌లో...** సబ్‌కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు జోగి శివకుమార్, బివి రమణయ్య, ఎస్.సురేష్, బి.గోపీనాథ్, ఎ.ప్రసాద్, బి.చంద్రయ్య సంఘీభావం ప్రకటించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గూడూరు ఆర్డీవో ఎఒకు అందించారు. ఈక ఆర్యక్రమంలో అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఎ.ఇంద్రావతి, కార్యదర్శి బిఎస్.ప్రభావతి, ఎస్‌కె ఆసియా, ఎస్.లక్ష్మి, హైమావతి, ఈశ్వరమ్మ, ఎస్.ప్రసన్న పాల్గొన్నారు.

**రేణిగుంటలో...** ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు కె.హరినాథ్, నరసింహారెడ్డి, వెంకటరమణ, కుప్పస్వామి, సెల్వరాజ్, కాంగ్రెస్ ఒబిసి జిల్లా అధ్యక్షులు చిరంజీవి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ధనమ్మ, రాధ, భారతి, అంబిక, పాండురంగమ్మ, భాగ్య, లక్ష్మి, విజయ, ప్రభావతి, ధరణి, పార్వతి, రేఖ పాల్గొన్నారు.

**వెంకటగిరిలో...** బంగారుపేట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సమ్మెబాట పట్టారు. సిఐటియు నాయకులు వడ్డిపల్లి చెంగయ్య, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎన్.స్వరూపరాణి, మంజుల నాయకత్వం వహించారు.

నిరసన కార్యక్రమంలో 250మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

**సూళ్లూరుపేటలో..** సిఐటియు నాయకులు ఎస్.సాంబశివయ్య, పి.మనోహర్ మద్దతు ప్రకటించారు. మేకల హైమావతి నాయకత్వంలో వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు. కోటలో అంగన్‌వాడీ నాయకురాలు పద్మలీల ఆధ్వర్యంలో జరిగింది.

**ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ రద్దు చేయాలి**

**చంద్రగిరిలో...** అంగన్‌వాడీలకు భారంగా ఉన్న ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి వాణీశ్రీ డిమాండ్‌చేశారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే అనివార్య పరిస్థితుల్లో సమ్మె చేస్తున్నామన్నారు. సమ్మె ఎలా భగ్నం చేయాలని అధికారులతో ఒత్తిడి చేస్తున్నదే తప్ప, సమస్యలు ఎలా పరిష్కారం చేద్దామనే ఆలోచనలో లేకపోవడం దుర్మార్గమన్నారు. నాగభూషణమ్మ, లీల పాల్గొన్నారు.

**నాయుడుపేటలో..** ప్రాజెక్టు కార్యదర్శి శ్యామలమ్మ, సిఐటియు జిల్లా నాయకులు శివకవి నేతృత్వంలో సమ్మె ప్రారంభమయ్యింది. నాయకులు సంధ్య, కళావతి, విజయ, సుకుమారి, మేరి, ప్రమీల, మునిరత్నమ్మ పాల్గొన్నారు.

**పుత్తూరు టౌన్‌లో..** అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనం పెంచాలని యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్ సంఘీభావం ప్రకటించారు. నాయకులు ఎస్.పురుషోత్తం, కెఆర్ సుబ్రమణ్యం, ఎ.విజయ్, రమేష్, యాసిన్‌బాషా, బాబు, వర్కర్లు మునికుమారి, విజయకుమారి, హైమావతి, ధనమ్మ, రాధ, అన్నపూర్ణ, అంబిక, గంగులమ్మ, పద్మజ పాల్గొన్నారు.

## వాయిద్య కళాకారుల పోస్టులు భర్తీ చేయాలి

**తిరుపతి సిటి :** రాష్ట్రంలోని వివిధ ఆలయాల్లో ఖాళీగా ఉన్న వాయిద్య కళాకారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్ చేసింది. స్థానిక ఓ ప్రైవేట్ హోటల్లో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిద్ధవటం యానాదయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులను ఇప్పటివరకు ఉన్న పాలకులు ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకున్నారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం వారికి ప్రాధాన్యత కల్పించడం సంతోషకరమన్నారు. టీటీడీ పాలకమండలి సభ్యులుగా అవకాశం కల్పించి, నాయి బ్రాహ్మణ సంఘం ఫెడరేషన్ ఏర్పాటు చేయడం, నాయి బ్రాహ్మణ షాపులకు సంవత్సరానికి 10వేల రూపాయలు సంక్షేమ పథకం కింద ఇవ్వడం, కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు నెలకు కనీస వేతనం 20 వేల రూపాయలు ఇచ్చేలా జీవోలు విడుదల చేసి జగన్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులపై ప్రేమను చూపించిందన్నారు. జనవరిలో నాయి బ్రాహ్మణుల సంక్షేమ బస్సు యాత్రను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుబ్బారావు, ఐపీఎస్ అధికారి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు నూకరాజు వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా కన్వీనర్ సురేంద్ర, తిరుపతి కార్పొరేటర్ నారాయణ పాల్గొన్నారు.

## జగన్‌కు ఓటమి తప్పదు : నారాయణ

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి నియంతృత్వ ధోరణితో పరిపాలన సాగించిన జగన్మోహన్‌రెడ్డికి ఈసారి ఎన్నికల్లో ఓటమి తప్పదని సిపిఐ జాతీయ నాయకులు కె.నారాయణ విమర్శించారు. తిరుపతి బైరాగిపట్టెడలోని సిపిఐ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక పొగరు, అహంకారం, అవినీతి దిశగా పరిపాలన సాగించారన్నారు. ఎంఎల్ఎ అభ్యర్థులను మార్చినంత మాత్రాన జగన్‌కు ఏమీ ఒరగదన్నారు. జగన్ తనపై ఉన్న వ్యతిరేకతను ఎంఎల్ఎలపై చూపిస్తున్నారన్నారు. తెలంగాణాలో కెసిఆర్ వ్యవహరించిన తీరు, ఓటమి ఆంధ్రప్రదేశ్‌లోనూ మార్పు తప్పదన్నారు. ఎపిలో తెలంగాణా ఎన్నికల ఫలితాలు పునరావృతం కాబోతున్నాయన్నారు. తుపాను ప్రభావంతో 60వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. ఎకరాకు 30వేల చొప్పున తక్షణ సాయం అందించాలన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పి.హరినాథ్‌రెడ్డి, ఎ.రామానాయుడు, కె.శివారెడ్డి, జిల్లా కార్యదర్శి పి.మురళి పాల్గొన్నారు.

## జానపద విజ్ఞానమే దేశీయ సంస్కృతి

**ప్రజాశక్తి - క్యాంపస్**

జానపద విజ్ఞానం ద్వారానే మన సంస్కృతి పరిరక్షణ సాధ్యమవుతుందని హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు నాగపట్ల భక్తవత్సల రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సారస్వత, సాంస్కృతిక సంఘం, మెట్రోపాలిటన్, న్యూయార్క్ ఏర్పాటు చేసిన ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం మంగళవారం సెనేట్ హాల్లో తెలుగు విభాగం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆచార్య భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ.. మన ఆచారాలు, సాంప్రదాయాలు ఆహార అలవాట్లు, వేషధారణ, పండుగలు ఇలా అనేక అంశాల్లో మన సంస్కతి ప్రతిఫలిస్తుందని అన్నారు. వీటిని కాపాడుకోవడం ద్వారా మన సంస్కతిని పరిరక్షించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హుస్సేన్ మాట్లాడుతూ.. తెలుగు విభాగం బోధన,

పరిశోధన, విస్తరణ రంగాల్లో విశేష కృషి చేస్తోందని అన్నారు. నిరంతరం సాహిత్య కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు పరిశోధకులకు అవసరమైన అవగాహనను పెంపొందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు నేతత్వం వహిస్తున్న తెలుగు విభాగాధిపతి ఆచార్య రాజేశ్వరమ్మను అభినందించారు. తెలుగు విభాగ అకడమిక్ అడ్వైజర్ ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ ఆదిశేషయ్య పాల్గొన్నారు.

## ఓటర్ దరఖస్తులు క్రమబద్దీకరించండి

**తిరుపతి టౌన్ :** ఓటర్ దరఖాస్తులు క్రమబద్దీకరించి, పెండింగ్ క్లైమ్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి మరో రెండు రోజుల్లోపు పూర్తి చేయాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం స్టేట్ ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు సూపర్ వైజర్లు, అదనపు సూపర్ వైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ బిల్వోల దగ్గర ఎలాంటి పెండింగులు వుండరాదని, బిల్వోల దగ్గర వున్న ఫారమ్ 6,7,8 క్లైమ్స్ మొత్తం మీ పరిధిలో విచారించి, పూర్తి వివరాలతో కార్యాలయానికి మరో రెండు రోజుల్లోపు

సమర్పించాలన్నారు. కొత్తగా నమోదు అయిన ఓటర్ల యొక్క వివరాలు అన్ని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వున్నాయా అని మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఆర్వో సేతుమాధవ్, డిప్యూటీ తహశీల్దార్ జీవన్ పాల్గొన్నారు.

## 'చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్‌కు దిక్సూచి'

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి**

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచి అనీ, ఆయన్ను తిరిగి సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు అన్నారు. 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా చలపతి నాయుడు మంగళవారం తొట్టంబేడు మండలంలోని బోను పల్లి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టారు. జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు వ్యత్యాసాన్ని గమనించాలని సూచించారు. రాష్ట్ర పరిస్థితి ప్రస్తుతం చుక్కాని లేని మునిగిపోయే

నావలాగా ఉందనీ, చంద్రబాబు ఈ రాష్ట్రాన్ని కాపాడగలడని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి-జనసేన కూటమికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచి దావులూరు లక్ష్మమ్మ, టిడిపి సీనియర్ నేత దావులూరు రామానాయుడు, రాజేంద్ర, సునీల్, కాళయ్య, అంకయ్య, దాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**ప్రజాశక్తి -తిరుపతి సిటీ** శ్రీ పండిట్ జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ 1962-68 బ్యాచుకు చెందిన ఎస్ ఎల్ సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక మంగళవారం జరిగింది. స్థానిక కేటీ రోడ్డులోని ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో దేశ విదేశాల్లో స్థిరపడిన ఆ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు కలుసుకొని, తాము చదువుకున్న పాఠశాలకి, తాము పుట్టిన గడ్డకి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మేజర్ జనరల్ వి ఎస్ శర్మ, రిటైర్డ్ ఏఎస్పి నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మత్యుంజయులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పాము కలకలం

**తృటిలో తప్పిన పెను ప్రమాదం**

**ప్రజాశక్తి - నాయుడుపేట**

మండలంలోని పుదూరు బాలికల గురుకుల పాఠశాలలో శనివారం సాయంత్రం పాము కలకలం రేపింది. పాఠశాల పరిసరాలను విద్యార్థులతో ప్రిన్సిపాల్ శుభ్రం చేయిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పిల్లలు గడ్డి పీకుతుండగా పాము కనిపించింది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఆ విద్యార్థిని పాము కాటేసి ఉండేది. తృటిలో ప్రమాదం తప్పిందని అక్కడి సిబ్బందే అనుకోవడం గమనార్హం. మూడు నెలల క్రితం స్కూల్లో కొంతమంది పిల్లలకు అలర్జీ వచ్చి చేతులపై బొబ్బలతో పెన్ను పట్టుకోలేని స్థితిలో ఉన్నా తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ సమాచారం ఇవ్వకపోవడం విమర్శలకు తావిచ్చింది. అదేమని అడగడానికి వచ్చిన తల్లిదండ్రులను గేట్ వద్దనే కర్కశంగా మాట్లాడి వెనక్కి తిప్పి పంపించేస్తున్నారని సమాచారం. ప్రిన్సిపాల్ కర్కశంగా వ్యవహరించడం వల్ల తమ పిల్లల్ని అక్కడ చదివించాలంటే ఇబ్బందిగా ఉందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. తాము ఫిర్యాదు చేయాలంటే తమ పిల్లల్ని ఎక్కడ వేధింపులకు పాల్పడుతుందోనన్న భయం వల్ల చెప్పలేకపోతున్నామని మీడియా ఎదుట వాపోయారు.

### 17న భగవద్గీత కంఠస్థ పోటీలు

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్** గీతా జయంతి సందర్భంగా హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో డిసెంబరు 17న ఆదివారం తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో భగవద్గీత కంఠస్థ పోటీలు జరగనున్నాయి. తిరుపతి జిల్లాలోని పాఠశాలల విద్యార్థులకు భగవద్గీత మూడో అధ్యాయం కర్మయోగంలో పోటీలు నిర్వహిస్తారు. 6, 7 తరగతుల విద్యార్థులు ఒక విభాగం గాను, 8, 9 తరగతుల విద్యార్థులు మరో విభాగంగాను పోటీలు నిర్వహిస్తారు. 700 శ్లోకాలు కంఠస్థం వచ్చిన వారిలో 18 సంవత్సరాల లోపు ఉన్నవారికి ఒక విభాగంగాను, 18 సంవత్సరాలు పైబడినవారికి మరో విభాగంగాను పోటీలు జరగనున్నాయి. ఆసక్తి గల విద్యార్థులు 17వ తేదీ ఉదయం 9 గంటలకు అన్నమాచార్య కళా మందిరానికి చేరుకోవాల్సి ఉంటుంది. డిసెంబరు 23న గీతాజయంతి రోజున బహుమతులు ప్రదానం చేస్తారు.

### అహంకార రాజకీయాలు తగవు : ఒవి రమణ

**ప్రజాశక్తి - తిరుపతి సిటి**

అహంకారంతో కూడుకున్న రాజకీయాలు నిలబడినట్లు చరిత్రలో లేవని టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు ఓ వి రమణ విమర్శించారు. మంగళవారం ఓ ప్రైవేటు హోటల్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అహం పూరితంగా వ్యవహరించిన ప్రభుత్వాలు కూలిపోయాయని, గతంలో కర్ణాటక, ప్రస్తుతం తెలంగాణ, రేపు ఆంధ్రప్రదేశ్లోనూ అదే తీర్పు వస్తుందని అభిప్రాయపడ్డారు. తాను వైయస్సార్సీపిలో ఉన్నప్పుడు ద్వితీయ శ్రేణి నాయకుడిగా పరిగణించారని, బలిజలకు వైసీపీలో తగిన ప్రాధాన్యత లేదని తెలిపారు. వైసిపి ప్రస్తుతం బలిజలు. కాపుల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు. టిడిపిని అధికారంలోకి తెస్తే బలిజలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 'మెగా' సంస్థపై చర్యలు తీసుకోండి

**కలెక్టర్‌కు సిపిఎం ఫిర్యాదు**

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

ప్రయాణికులను, వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న జాతీయ రహదారి నిర్మాణ సంస్థ మెగా ఇంజనీరింగ్ సంస్థపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తిరుపతి జిల్లాలో తిరుపతి నుంచి నాయుడుపేట వరకు జాతీయ రహదారి నిర్మాణం అవుతుంది. ఈ సందర్భంగా మెగా కంపెనీ కనీస పద్ధతులు పాటించకపోవడం వల్ల పాత రోడ్డుని రిపేర్లు చేయకుండా ఉండటం వల్ల ఆ రోడ్లలో ప్రయాణించే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంటలు వడిన రోడ్లలో వాహనాలు నడపడానికి వాహనదారులు మరింత అవస్థలు పడుతూ టైర్లు, ఇంజిన్లు దెబ్బతింటున్నాయని ఆవేదనకు గురవుతున్నారు. మెగా కంపెనీ పర్యవేక్షణ చేస్తున్న జాతీయ రహదారుల అథారిటీ ఏ మాత్రం శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల రోడ్డు నిర్మాణంలో కొత్త రోడ్డుకి పాత రోడ్డుకి అనుసంధానం చేయకుండా పెద్ద స్థాయిలో తేడాలు ఉండడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాళహస్తి



స్వర్ణముఖి నదిపై ఉన్న బ్రిడ్జి మరింత హీనస్థితికి చేరుకున్నది. పెళ్లకూరు మండల కేంద్రం వద్ద, ఏర్పేడు దాటిన తర్వాత పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారుల్లో మెగా కంపెనీ టిప్పర్లు పెద్ద సంఖ్యలో తిరగడం వలన, ఈ మధ్య కురిసిన వర్షాల వలన పూర్తిగా రోడ్డు పాడైపోయిన పరిస్థితి నెలకొంది. ఎన్‌హెచ్‌ఐ అధికారులు మెగా కంపెనీ ప్రలోభాలకు లోబడి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాహనాలు సక్రమంగా తిరిగేలా రోడ్డును బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి బాధితునికీ రూ.2500 ఇవ్వాలి : సిపిఎం

**ప్రజాశక్తి - రేణిగుంట**

మిచౌంగ్ తుపాను కారణంగా ఇళ్లల్లోకి నీళ్లు వచ్చిన ప్రతి పేదవానికి రూ.2500 చొప్పున పరిహారం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కె.హరినాథ్ డిమాండ్ చేశారు. తారకరామానగర్‌లో కూలి పని ఆధారంగా బతికే వారి పరిస్థితి దయనీయంగా ఉందని, ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ మేరకు రేణిగుంట మండల తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. తుపాను కారణంగా అరటి, వరి, కాయగూరలు, ఆకు కూరలు, పూల తోటలు దెబ్బతిన్నాయన్నారు. గుండ్రాల కాల్వ గ్రామంలో ఎ.రమణమ్మ సంబంధించి ఐదు మేకలు చనిపోయాయన్నారు. తారకరామానగర్‌లో ఐదు మేకలు వాగులో కొట్టుకుపోయాయన్నారు. ఇందిరమ్మ కట్టించిన ఇళ్ల స్లాబులు ఊడి కూలిపోయే విధంగా ఉన్నాయన్నారు. సత్యశ్రీ, సెల్వరాజు, శివానందం, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## తిరుపతిలో ప్రశాంత వాతావరణం కల్పించాలి : సిపిఎం

**తిరుపతి టౌన్ :** సుభాష్ నగర్ లో ఆదివారం రాత్రి కిషోర్‌ని చంపిన హంతకులను కఠినంగా శిక్షించాలని, తిరుపతిలో ప్రశాంత వాతావరణం కల్పించాలని సిపిఎం నగర కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తిరుపతి నగరంలో హత్యలు పెరిగిపోతున్నాయని, ముఖ్యంగా యువత గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడటం వల్ల ఇటువంటి సంఘటనలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి లాంటి నగరంలో గంజాయి, డ్రగ్స్ అరికట్టాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. యువత తప్పుడు మార్గాలు పట్టకుండా వారిని చైతన్య పరచడానికి పోలీసులు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు గుర్తించండి : కలెక్టర్

**ప్రజాశక్తి - తిరుపతి టౌన్**

జర్నలిస్టుల ఇంటి స్థలాల మంజూరుకు అవసరమైన భూములు త్వరితగతిన గుర్తించాలని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి జిల్లాలోని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో జర్నలిస్ట్ హౌసింగ్ స్కీమ్ జిల్లా కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఇప్పటికే జిల్లాలో 137 మంది దరఖాస్తు చేసుకున్నారని ఐ అండ్ పిఆర్ వారు పంపారని తెలిపారు. స్థల సేకరణకు అయ్యే ఖర్చులో 60 శాతం ప్రభుత్వం వెచ్చించ నున్నదని, 40 శాతం జర్నలిస్ట్ వాటా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. రానున్న జనవరి 6 వ తేది ఆన్లైన్ దరఖాస్తుకు ఆఖరు తేది అని, అర్హత గల జర్నలిస్ట్ లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డి ఆర్ ఓ పెంచల కిషోర్, ఆర్‌డిఓ కిరణ్ కుమార్, డిపిఆర్ఓ విజయ సింహా రెడ్డి, డివిజనల్ పి ఆర్ ఓ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి: సిఐటియు

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** డిపోలోని ఆర్టీసీ కాంటాక్ట్ కార్మికులు, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ తులసి రాం, పుత్తూరు డిపో గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ సర్క్యులర్ ప్రకారం జీతాలు అమలు చేయాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి విడుదలయ్యే కాంట్రాక్ట్ కార్మికుల డిఎ పెంపు నోటిఫికేషన్‌ను, నోటీసును బోర్డు ద్వారా కార్మికులకు తెలపాలని, పీఎఫ్, ఈఎస్ఐ మినహాయింపును కార్మికులకు తెలపాలని కార్మికులకు జీతంతో కూడిన తొమ్మిది రోజుల సెలవును అమలు చేయాలని, డిపో పరిధిలోని, బస్టాండ్ పరిధిలోని, పనిచేస్తున్న సఫాయి కర్మచారులలో, మరుగుదొడ్ల మురికి కాలువలలో శుభ్రం చేయించు కుంటున్న ప్రకారం వేతనాలు చెల్లించాలని, అద్దె బస్సు టెండర్లతో పేర్కొంటున్న విధంగా సిబ్బందికి ఈఎస్ఐ, పిఎఫ్ అండ్ డిడిఎల్ కృషి చేయాలని, ఈఎస్ఐ ను కార్మికులు ఉపయోగించే విధంగా అమలు చేయాలని, ప్రతినెలా ఐదో తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

పుత్తూరులో

సత్యవేడులో

**సత్యవేడు:** ఆర్‌టిసి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు నాయకులు ఆర్టీసీ డిపో మేనేజర్ రవి కుమార్‌కు ఆర్టీసీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ తులసి రాం, తిరుపతి జిల్లా నాయకుడు భాస్కర్, సత్యవేడు సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎం రమేష్ వినతి పత్రం సమర్పించారు. వెంటనే ఆర్‌టిసి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

## కళా ఉత్సవంలో పిళ్లారి పట్టు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్:** మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిళ్లారి పట్టు లో చదువుతున్న విద్యార్థులు కార్వేటి నగరం ఆధ్వర్యంలో కళా ఉత్సవంలో భాగంగా విద్యార్థులకు జిల్లా స్థాయిలో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఇందులో పియోనో వాయిద్యంలో ఎం ధనుష్ కంటి, త్రిమితీయ చిత్రణలో ఎం. జశ్వంత్, గాత్ర సంగీతంలో ఎ. మానిషి వీరందరూ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొంది రాష్ట్ర స్థాయి జరిగే పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. గెలుపొందిన మునిలక్ష్మికి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మండ స్థానం సాదించిన విద్యార్థులు విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని ప్రధానోపా ధ్యాయురాలు తెలిపారు.

# విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఆరోగ్యం

- శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విసి ఆచార్య భారతి

**ప్రజాశక్తి - క్యాంపస్ :** విద్యార్థిని విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఒత్తిడిని జయించి సంపూర్ణ ఆరోగ్యంతో మంచి ఫలితాలు సాధించడానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు దోహదం చేస్తాయని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దేపురు భారతి అన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వేదికగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రెండో విడత అంతర్ కళాశాలల, క్రీడలు, ఆటలు, సాహిత్య సాంస్కృతిక సమ్మేళనం 2023-24ను ప్రారంభిస్తూ విద్యార్థులు క్రీడలు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల మక్కువ పెంచుకోవడం ద్వారా మానసిక, శారీరక దారుఢ్యం తో పాటు, సృజనాత్మకత పెంపొందుతాయని, మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవడం, విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం తద్వారా సమాజం సమ్మిళిత అభివృద్ధికి దారితీస్తుందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టరు పి సాంబశివరావు మాట్లాడుతూ ఈ క్రీడలు సజావుగా సాగడానికి కళాశాలలో తగిన ఏర్పాట్లు చేశామని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలలో జరిగే ఈ సమ్మేళనానికి ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, వ్యవసాయ ఇంజినీరింగ్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలకు చెందిన 678 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని విద్యార్థులు ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ పివి. సత్యగోపాల్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యతోపాటు క్రీడలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు తగు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల బోధన సిబ్బంది, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థి వ్యవహారాలు ఇన్‌ఛార్జులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీ పద్మావతి మహిళా విశ్వవిదద్యాలయం విసి భారతి

సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్ కార్యాలయ ఎవో మునిలక్ష్మి

## లింగ నిర్ధారణ నేరం

**ప్రజాశక్తి - గూడూరు టౌన్ :** లింగ నిర్ధారణపై రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని సబ్ కలెక్టర్ కార్యాలయ ఎవో మునిలక్ష్మి పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వైద్య, రెవెన్యూ, పోలీస్ ఐసిడిఎస్ శాఖల అధికారులతో బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమంపై సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయ ఎవో ముని లక్ష్మీ మాట్లాడుతూ పై, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై తరచూ మీడియాలో వార్తలు రావడం విచారకరమని పేర్కొన్నారు. లింగ నిర్ధారణలో భాగంగా మొబైల్ స్కానింగ్ వినియోగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ బాబు, నెల్లూరు రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'రజనీకాంత్ త్వరలో రాజకీయాల్లోకి రావాలి'

పూల వెంకటాద్రి యాదవ్

**ప్రజాశక్తి -రేణిగుంట :** ప్రముఖ సినీ నటుడు సూపర్ స్టార్ రజినీకాంత్ త్వరలో రాజకీయాల్లోకి రావాలని ఆంధ్రప్రదేశ్ రజినీకాంత్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పూల వెంకటాద్రి యాదవ్ కోరారు. మంగళవారం సూపర్ స్టార్ రజినీకాంత్ జన్మదిన సందర్భంగా అలిపిరి పాదాలు వద్ద పూల వెంకటాద్రి యాదవ్ దాదాపు 100 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ స్టార్ రజినీకాంత్ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే మరెన్నో సినిమాలు తీయాలని రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజినీకాంత్ ఫ్యాన్స్ నాయకులు శంకర్, మోసమయ్య పాల్గొన్నారు.

అన్నదానం నిర్వహిస్తున్న రజనీకాంత్ ఫ్యాన్స్

## 'రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం'

**ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :** టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్ పేర్కొన్నారు. నగరి నియోజకవర్గం పుత్తూరు మునిసిపాలిటీ 12వ వార్డు 62వ బూత్ కుందిమాకుల గుంట ఎస్టి కాలనీ లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్ యూనిట్ ఇన్‌ఛార్జి బాబు నాయుడు, వార్డు అధ్యక్షులు పి మధు, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, టిడిపి నాయకులు కుమార్ నాయుడు, నాగయ్య మాజీ కౌన్సిలర్, కే రవి వెంకటరామయ్య రామచంద్రయ్య, మునిరత్నం నాయుడు, జెసిపి మాధవ, అంకయ్య, శ్రీరాములు జితేంద్ర, రాజబాబు, సురేష్, దాము, గోపి, ఐటిడిపి కోఆర్డినేటర్ యం ఈశ్వర్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ శివకుమార్

## ముందస్తు క్రిస్మస్ సంబరాలు

**ప్రజాశక్తి -రేణిగుంట :** రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ పొదుపు సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో తారక రామా నగర్ లోని చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ శివకుమార్ పాస్టర్ లుకాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ లూకాస్ మాట్లాడుతూ డిసెంబర్ మాసం అంటేనే క్రిస్మస్ గుర్తుకు వస్తుందన్నారు. ఈ మాసం అంతా కూడా ప్రతి ఒక్కరూ ఘనంగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. ఈ క్రిస్మస్‌ని రాస్ ఆధ్వర్యంలో సభ్యులందరూ ఉత్సాహంగా కులాలకు మతాలకు అతీతంగా ఘనంగా చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రెండువేల సంవత్సరాల క్రితం డిసెంబర్ 24న అర్ధరాత్రి దాటిన తర్వాత జీసస్ జన్మించాడని ప్రతి సంవత్సరం 25 వ తేదీన క్రిస్మస్ పండుగను జరుపుకుంటారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ట్రస్టీలు, లీడర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


తాగునీటి సరఫరా నిలిపివేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న బొజ్జల బృందమ్మ

## తాగునీటి సరఫరాను ఆపేయడం అన్యాయం

బొజ్జల బృందమ్మ

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:** పట్టణంలోని 32వ వార్డు బీపీ అగ్రహారం ప్రాజెక్టు వీధిలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో పాల్గొన్న తమ కోడలు రిషితా రెడ్డికి స్థానిక ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలికారన్న అక్కసుతో వైసిపి నాయకులు మున్సిపల్ తాగునీటి సరఫరాను ఆపే యడం అత్యంత హేయమైన చర్య అని బొజ్జల బృందమ్మ అన్నారు. మంగళవారం ఆమె 32 వ వార్డులో తాగునీటి సరఫరా ఆగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. మంచినీటి కుళాయిలను పీకేసి, వాటికి డమ్మీలు తగిలించి నీటి సరఫరాను ఆపివేయడం వారు దిగజారుడు తనానికి నిదర్శమన్నారు. తమను రాజకీయంగా ఎదుర్కోలేని వైసీపీ నేతలు ఇలాంటి దిగజారుడు పనులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుతో ఫోన్లో మాట్లాడి వెంటనే తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## వైసిపి ప్రభుత్వ పథకాలపై ప్రచారం

**ప్రజాశక్తి-తడ:** తడ మండల లోని కారిజాత సర్పంచ్ సునీల్ రెడ్డి , వాటంబేడు సర్పంచ్ మహా లక్ష్మి సూచనల మేరకు 'వైఎపీ నీడ్స్ జగన్'లో లో మీటింగ్ కు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ ఆమోస్ బాబు, ఎంపీపీ రఘు పాల్గొన్నారు. జగనన్న ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన పథకాలు, అభివృద్ధి పనులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైయసిపి నాయకులు ఎంపీపీ కొలవి రాఘు, కారిజాత సర్పంచ్ సునీల్ రెడ్డి, టి.శశి కుమార్ , పూడి మాజీ సర్పంచ్ మురుగన్ , ఎల్లయ్య , వైస్ సర్పంచ్ దేసింగ్ , ప్రసాద్, రాజేంద్ర, శివకుమార్ , వైసిపి సీనియర్ నాయకులు, అంగన్వాడీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంగళంలో 1564 పట్టాలకు రిజిస్ట్రేషన్లు: మోహిత్ రెడ్డి

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** మంగళం ప్రాంతంలో దీర్ఘకాలంగా గతంలో పట్టాలు పొంది రిజిస్ట్రేషన్ సౌకర్యం లేక స్థానికంగా పట్టాలు పొందిన వారు ఇబ్బందులు పడ్డారని, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో పట్టాలు పొందిన వారికి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించనున్నామని వైసిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మోహిత్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. 1984-85 ప్రాంతంలో సప్తగిరి కాలనీ, మంగళం క్వార్టర్స్ పరిధిలోని సర్వే నంబర్లు 1/1, 11/1 లోని 44 ఎకరాల్లో 1564 మంది ప్రభుత్వం నుండి పట్టాలు తీసు కుందన్నారు. అయితే దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారుతున్నా ఈ సమస్యను ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని 22/ఏ నుండి ఈ సర్వే నంబర్లను తొలగించి రిజిస్ట్రేషన్లతో సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలను వారంరోజుల్లో మంజూరు చేసే దిశగా కృషి చేశారన్నారు. జగనన్న ప్రభుత్వంలో పేదలందరికీ న్యాయం జరుగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మంగళం డివిజన్ వైసిపి అధ్యక్షులు ప్రళయ కావేరి నారాయణరెడ్డి, మంగళం పరిధిలోని పంచాయతీల ఇన్చార్జులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, వైసిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డి

## కరస్పాండెంట్‌కు జాతీయ ఎలైట్ అవార్డు

**ప్రజాశక్తి -చిన్నగొట్టిగల్లు:** ఇరవై ఐదు సంవత్సరాలు గా విద్యారంగంలో చేసిన కృషికి భాకరాపేట శ్రీసాయిరాం స్కూల్ కరస్పాండెంట్ ఎనమల జనార్ధనరెడ్డి 'జాతీయ ఎలైట్ అవార్డు' అందుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి కళా వేదిక పై జరిగిన ఎలైట్ జాతీయ అవార్డు ప్రదానోత్సవంలో కరస్పాండెంట్ డాక్టర్ ఎనమల జనార్ధనరెడ్డి తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదన్ ఆచారి, మాజీ వ్యవసాయ మంత్రి రాజగోపాల్ ఆచారి, బిసి కమిషనర్ వకులాభరణం కృష్ణ మోహన్ దుశ్శాలువతో సత్కరించి జాతీయ ఎలైట్ అవార్డును బహూ కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ మారుమూల గ్రామం నుంచి గత 25 ఏండ్లుగా విద్యారంగంలో సేవలందిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరా లను అదిరోహించే విధంగా కరస్పాండెంట్ జనార్ధన రెడ్డి తీర్చి దిద్దారన్నారు. సాయి రాం స్కూల్ విద్యా సంస్థ ప్రతి సంవత్సరం నూరు శాతం ఉత్తీర్ణత సాదిస్తూ ఆ సంస్థ విద్యార్థులు అనేక అవార్డులు రివార్డులు అందు కున్నారు. ఉన్నత విద్యలోనూ తమ ప్రతిభ చాటు తున్నారు. ఈ సందర్భంగా భాకరాపేటలో జనార్ధన రెడ్డి మాట్లా తూ ప్రతిష్టాత్మక ఈ జాతీయ అవార్డు అందుకోవడం తనకు అనందంగా వుందన్నారు. భాకరాపేట సర్పంచ్ సాకిరి భూపాల్, పెద్దలు గురుశంకర్, రచయిత్రి ఉషారాణి ఆయనను అభినందించారు.

## 'ఆడుదాం ఆంధ్ర' నిర్వహణపై సమావేశం

**ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ :** వెంకటగిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 'ఆడుదాం ఆంధ్ర' నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మెప్మా ఆర్పి లతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడదాం ఆంధ్ర ను సంఘ సభ్యుల కుటుంబాలలో ఉన్న మహిళలు, పురుషులు బాల బాలికలు ఈ ప్రోగ్రాం లో పాలుపంచుకునే విధంగా వారికి తెలపాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఆడదాం ఆంధ్రలో కబడ్డీ, కోకో, క్రికెట్టు బ్యాట్మెంటన్, వాలీబాల్‌కు వారి పేర్లు నమోదు చేసుకుని వారు ఏ ఆటలో రాణిస్తారో ఆ ఆటను ఎంపిక చేసుకోవచ్చని కమిషనర్ సూచించారు. పాటల పోటీలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ప్రజలకు అవగాహన కల్పించి వారు పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని మెప్మా ఆర్పిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి భాస్కరరావు ఆర్ పి లు పాల్గొన్నారు.

# 15న ఆకెపాటి తిరుమల మహా పాదయాత్ర

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** ఉమ్మడి కడప జిల్లా పరిషత్తు చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి 21వ తిరుమల మహా పాదయాత్ర ఈనెల 15న ప్రారంభం అవుతుందని నాక్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకరయ్య తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాదయాత్రకు సంబంధించిన గోడపత్రి కలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ 15న వేలాదిగా గోవింద మాల భక్తులతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మహా పాదయాత్ర ప్రారంభమై 18వ తేదీ అన్నమయ్య కాలినడక మార్గం ద్వారా తిరుమల చేరు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు, కిరణ్ కుమార్ రెడ్డి, సతీష్ చంద్ర, అనంత పద్మనాభ రెడ్డి పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్సు ప్రారంభోత్సవ ఆహ్వానపత్రికను అందిస్తున్న ఏర్పేడు మండల సర్పంచుల సంఘం నాయకులు

## షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి రండి.. ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ప్రజాశక్తి -ఏర్పేడు:** మండల కేంద్రమైన ఏర్పేడు లో నూ తనంగా నిర్మించిన గ్రామ పంచా యతీ వాణిజ్య సము దాయం ప్రారంభోత్సవానికి రావా లని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్య పు మధు సూదన్ రెడ్డిని ఏర్పేడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య ఆహ్వా నించారు. శివయ్య నేతృత్వంలో 57 లక్షల రూపా యలు అంచ నా వ్యయంతో 11 దుకాణ గదులు నిర్మాణం త్వరిత గతిన చేపట్టారు. ఈనెల 22వ తేదీన ప్రారంభోత్సవం జరుగు తుం దని శివయ్య తెలిపారు. ఏర్పే డు మండల వైసీపీ నాయ కులు, మేకలత్తూరు చంద్రశేఖర్ అలియాస్ ఎస్ఎస్ చంద్ర ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారి లో ఉన్నారు.

## ఘనంగా నడివీధి గంగమ్మ జాతర

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** తిరుపతి నగర పరిధిలోని పల్లె వీధిలో వెలసిన నడివీధి గంగమ్మ జాతర మంగళవారం ఘనంగా జరిగింది. రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు అమ్మవారికి అంబళ్లు పోసి పొంగళ్ళు సమర్పించారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఏడు అమ్మవారికి ఘనంగా జాతరను నిర్వహిస్తారని సునీల్ చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ నరసింహ చారి, వేషాలమ్మ గుడి మాజీ చైర్మన్ బొడ్డు అశోక్, శివారెడ్డి, నాయకులు సురేష, నరేంద్ర, మురళి పాల్గొన్నారు.

## పంట కాలువలు తవ్వకంతో రైతులకు మేలు

**ప్రజాశక్తి -ఏర్పేడు:** ఏర్పేడు మండలంలోని ఉపాధి హామీ ద్వారా బండారుపల్లి పంచాయతీలో చేపడు తున్న పంట కాలువ పూడికతీతపనిని డ్వామా పథక సంచాలకులు సివి శ్రీనివాస్ ప్రసాద్ తనిఖీ చేసి ఉపాధి హామీలో పంట కాలవలు తవ్వకంతో రైతులకు ఆర్థిక స్వావలంబానికి దోహదం చేస్తుందని తెలియజేస్తూ రైతుల స్వావలంబానికి దోహదం చేసే పనులు చేపట్టాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజూ 272 రూపాయలు కూలీలు పొందేటట్లు వేతన దారులు పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ దేవరి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## జీతాలు ఇప్పించు ముక్కంటీశా..!

**ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :** పురాణ ప్రసిద్ధి, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలని టిడిపి బీసీ విభాగం నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. ఆలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగులకు వేతనాలు చెల్లించి నెలన్నర రోజులు గడుస్తోందని, మీరైనా వేతనాలు ఇప్పించాలి ముక్కంటీశా అంటూ పరోక్ష విమర్శ చేశారు. జీత భత్యాలపై కుటుంబాలను పోషించే సుమారు 500 మంది నిరుద్యోగుల పట్ల ఇంత నిర్లక్ష్యం పనికిరాదని హిత బోధ చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంటనే స్పందించి తక్షణమే జీతాలు చెల్లింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మిన్నల్ రవి, కామేష్ యాదవ్, డా.ఎం.ఉమేష్ రావు, మునిరాజా యాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు తెలుగు మెటీరియల్ పంపిణీ

**ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:** పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడంతో పాటు స్వల్పంగా మారిన తెలుగు ప్రశ్నా పత్రం ఆధారంగా రూపొందిం చిన తెలుగు ప్రశ్నావళి స్టడీను మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి విద్యార్థులకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ పదవతరగతి విద్యార్థుల సౌకర్యార్థం సామర్థ్యాల ఆధారంగా తెలుగు ప్రశ్నావళి ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను విషయ నిపుణులైన డాక్టర్ నెమిలేటి కిట్టన్న, విద్వాన్ గండుపల్లి గోవిందయ్య, యువశ్రీ మురళి లు కలిసి రూపొందించామని తరగతిలో అన్ని స్థాయిల విద్యార్థులకు ఉపయుక్తంగా ప్రశ్నలు వారీగా సులభంగా అవగాహన చేసుకుని చదవడానికి చక్కగా ఉపయోగపడుతుందన్నారు.

## అమ్మ ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి -తొట్టంబేడు:** మండలంలోని శివ నాథ పురంలోని అమ్మ ఆశ్రమం లో టీడీపీ బీసీ సెల్ విభాగం మండల అధ్యక్షు డు సురేంద్ర యాదవ్ పుట్టి న రోజు సందర్భంగా అమ్మ మహిళా వృద్ధాశ్రమం లోని వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ తన పుట్టిన రోజుకు ఆయన కుమార్తెల పుట్టిన రోజులకు ప్రతి ఏటా సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అదృష్టంగా భావి స్తున్నట్లు చెప్పారు. ప్రతి యేటా అమ్మ ఆశ్రమం లోని అమ్మలకు తన వంతు సాయం అందిస్తున్నందుకు ఆశ్రమ నిర్వాహ కురాలు భూలక్ష్మి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేఖ రాజు, మహేష్, మోహనకృష్ణ పాల్గొన్నారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

## వెంకటరాజుకు నివాళి

**ప్రజాశక్తి - పిచ్చాటూరు:** పిచ్చాటూరులో రాజు మెస్ యజమాని వెంకటరాజు సోమవారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాళులు అర్పిం చారు. అనంతరం వెంకటరాజు కుటుం బ సభ్యులు శంకర్ రాజు, మాధవరాజును ఎమ్మెల్యే ఓదార్చారు.

వెంకటరాజుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

---

**IN THE COURT OF IV ADJ TIRUPATI**
**O.S.No. 219/2016**
A.Raja Sekhar ...Plaintiff
V/s
R.C.Jyothi & Others ...Defendants
**NOTICE TO DEFENDANT NO.15**
D15) T.Hema Shicharan S/o Late T.J.Mohan Ram, R/o at No.103, Porla Street, Now D.No.11-154, S.v.Nagar, Tirupati
పై దావా నందు డి15 అయిన టి.హేమ శ్రీచరన్ గారికి సమన్లు నిమిత్తం తేది. 19.12.2023 కోర్టు నందు వాయిదా యున్నది. ఆ రోజున ప్రతివాది ప్రత్యక్షముగా గాని వకీలు ద్వారా గానీ హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల తెలుపుకోవలయును. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 19.12.2023
**ఎన్.శ్రీనివాస రావు**
**మబ్బు హేమసుందర్**
న్యాయవాదులు, తిరుపతి సెల్ 9393606512

---

**In the Court of the I Addl. Junior Civil Judge : Nellore**
**O.S.No. 38 / 2022**
**M/s. State Bank of India,** Trunk Road, Nellore City. Rep. by its Branch Manager - Plaintiff
Vs
**Shaik Dilip** - Defendant
**Notice to Defendant**
**Shaik Dilip,** S/o **Shaik Rafi,** residing at Door No.4-3-6, Pedda Masid Street, Naidupeta, Vinnamala, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
**దామా ధమరేశ్వర్,** బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

---

**IN THE COURT OF THE Vth ADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI**
**O.S.No. 274/2015**
G.Surendranatha Reddy ...Plaintiff
V/s
V.Chandrasekhar Naidu ...Defendants
**SUIT SUMMONS TO THE DEFENDANT NO.24**
D24) E.Hamsa W/o E.Raja, D.No.13-27, Saibaba Colony, Peruru Village, Tirupati Rural Mandal, Tirupati District.
పై కనిన డిక్లరేషన్ దావాలో 24 ప్రతివాదికి దావా సమన్లు నిమిత్తం తేది 26.12.2023న ఉదయం 10.30 గంటలకు పై కనిన 24వ ప్రతివాది పై కనిన కోర్టులో హాజరై సమాచారం చేప్పుకోవలసినదిగా కోర్టువారు వాయిదా వేసినారు. రాని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 26.12.2023
**P.PRABHAKARA NAIDU**
Advocate, Tirupati

---

**IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI**
**O.S. NO. 16 OF 2021**
1. K.C. Murali ( blind)
2. K.C. Anusha
3. K.C. Nisha
All are Respondented by K.R. Balaji the power of Attorney Holder ....Plaintiff
Vs
C. Chandrasekhar Naidu and 7 Others ....Defendants
**SUIT SUMMONS TO THE DEFENDANTNO. 1**
To, C. Chandrasekhar Naidu, S/o Late Rangaiah Naidu, Residing at LIG Plot No.36, TUDA Plots, Muthyalareddypalli Panchyat Rayal Nagar, R.C. road, Tirupati.
Sir,
Please take Notice that the above case stands posted to 27-12-2023 for your appearance. Do appear and file your objections at 10.30 Am on 27-12-2023 in the above - mentioned Court. Else, the matter will be decided ex-parte.
Hearing Date : 27-12-2023.
**K. Ajaya Kumar**
**Advocate for Plaintiff, Tirupati.**

---

**IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI**
**I. A. No. 83 OF 2021, O.S. NO. 16 OF 2021**
1. K.C. Murali ( blind)
2. K.C. Anusha
3. K.C. Nisha
All are Respondented by K.R. Balaji the power of Attorney Holder ....Petitioner / Plaintiff
Vs
C. Chandrasekhar Naidu and 7 Others ....Respondents / Defendants
**NOTICE TO THE RESPONDENT NO. 1**
To, C. Chandrasekhar Naidu, S/o Late Rangaiah Naidu, Residing at LIG Plot No.36, TUDA Plots, Muthyalareddypalli Panchyat Rayal Nagar, R.C. road, Tirupati.
Sir,
Please take Notice that the above Case stands posted to 27-12-2023 for your appearance. Do appear and file your objections at 10.30 Am on 27-12-2023 in the above - mentioned Court. Else, the matter will be decided ex-parte.
Hearing Date : 27-12-2023.
**K. Ajaya Kumar**
**Advocate for Plaintiff, Tirupati.**

---

**IN THE COURT OF THE I st ADDL JUNIOR CIVIL JUDGE :: TIRUPATI**
**O.S. NO. 22 OF 2021**
C. Subramanyam S/o Late. C. Rangaiah ....Plaintiff
Vs
G. Munirathnum, S/o G. Lakshmaiah ....Defendant
**SUIT SUMMONS TO THE DEFENDANT**
G. Munirathnum, S/o G. Lakshmaiah, Retd employee, Door No. 4 - 4 - 838, Nehru Nagar, Tirupati.
Sir,
Where as the plaintiff filed above suit against you and case is posted to 4-1-2023 for your appearance. You shall appear on 4-1-2023 either in person or through Advocate, if you failed to do so the case will be decided in your absence.
**M.C.Krishnamacharyulu**
**Advocate for Plaintiff**

---

**यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India**
తుమ్మలగుంట శాఖ, ఎస్.వి.వెటర్నరీ యూనివర్సిటీ క్యాంపస్, తుమ్మలగుంట, తిరుపతి, తిరుపతి జిల్లా - 517502 , ఫోన్: 9653620981

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002, లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకానికి -వేలం ప్రకటన**

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టిన / ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి అధీకృత అధికారిచే నిర్మాణాత్మకం/ భౌతికంగా స్వాధీనం చేసుకోబడిందని అది **దిగువ తెలిపిన రుణగ్రహీత / గ్యారంటార్లను** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి వున్న మొత్తమును రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలాగే" ఉన్నది ఉన్నట్టుగా మరియు అక్కడ ఏమున్నదో** అదే పద్ధతిపై విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా రుణగ్రహీత మరియు గ్యారంటార్లకు ఇందుమూలముగా నోటీసు ద్వారా తెలియజేయడమైనది. **రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు కింద తెలుపబడినది.**

**రుణగ్రహీత మరియు గ్యారంటార్ల పేర్లు :1) రుణగ్రహీతలు: 1(ఎ) శ్రీమతి షేక్ గుల్జార్ బేగం,** భర్త లేట్ షేక్ ఖాదర్ బాషా, డి.నెం.12-635, బుగ్గ వీధి, రేణిగుంట, తిరుపతి జిల్లా - 517520. **1(బి) షేక్ షఫి, తండ్రి లేట్ షేక్ ఖాదర్ బాషా (చనిపోయిన కారణంగా వారి వారసులు),** డి.నెం.12-636, బుగ్గ వీధి, రేణిగుంట, తిరుపతి జిల్లా - 517520 **1(సి) షేక్ మనోజ్, తండ్రి లేట్ షేక్ ఖాదర్ బాషా,** డి.నెం.12-635, బుగ్గ వీధి, రేణిగుంట, తిరుపతి జిల్లా - 517520 **2) సహ రుణగ్రహీత / గ్యారంటారు: శ్రీ వీరెంకు సత్యనారాయణ,** తండ్రి రంగరావు, 3-79, మెయిన్‌రోడ్డు, శెట్టిపల్లి, రేణిగుంట, తిరుపతి జిల్లా - 517506

**బకాయి మొత్తం తేది:30.11.2023 నాటికి రూ.22,53,296.80 పై మరియు తదుపరి వడ్డీ , ఖర్చులు & వ్యయాలు**

**స్థిరాస్తి వివరణ:** తిరుపతి జిల్లా, రేణిగుంట సబ్ జిల్లా, రేణిగుంట మండలం, రేణిగుంట గ్రామ పంచాయతీ, నెం.20 తూకివాకం గ్రామ లెక్కదాఖలా, బుగ్గవీధి రెసిడెన్షియల్ ఏరియా, కొత్త వార్డునెం.12, సర్వేనెం.779 సబ్ డివిజన్ అనంతరం 779/1 లోని సర్కారు మెట్ట డి.నెం.12-635 గల నివాసయోగ్యమైన భూమి మరియు బిల్డింగ్ యొక్క విస్తీర్ణం 1800 చ.అ. లేదా 200 చ.గ. శ్రీమతి షేక్ గుల్జార్ బేగం పేరున వున్నది. హద్దులు: తూర్పు: ఫార్మేషన్ రోడ్డు, పడమర: హరి యొక్క డి.నెం.12-662, ఉత్తరం: అబ్దుల్ రెహమాన్ యొక్క డి.నెం.12-638, దక్షిణం: ఎ.వసంతమ్మ స్థలం

**రిజర్వు ధర రూ.78,81,000.00 డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ.7,88,000.00**

**ఈ-వేలం తేది మరియు సమయం: 29.12.2023 మ.12.00 గం॥ల నుండి సా.5.00గం॥ల వరకు (10 నిముషాల అపరిమిత పొడిగింపుతో అనగా ఈ-వేలం ముగిసే సమయానికి 10 నిముషాల మునుపు బిడ్డు వేసిన ప్రతిసారి 10 నిముషాలు పొడిగించబడును.)** విక్రయమునకు చెందిన పూర్తి నియమనిబంధనల కొరకు **https://ibapi.in** ను లింకును చూడగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కొరకు **https://mstcecommerce.com/auctionhome/ibap i/index.jsp**ను చూడగలరు.

**ప్రదేశం: తిరుపతి, తేది :12.12.2023** **సం॥ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

---

**BEFORE THE CHAIRMAN MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM IV th ADDL DISTRICT JUDGE : TIRUPATI**
**M.V.O.P NO. 151 / 2022**
J. Nirmala and others ....... Petitioners
Vs
Macha Harika and others ....Respondents
**Notice to the Respondent No. 2**
R2
Pedamamagari Srilatha,
W/o R. Chandra Mohan Reddy,
D.No. 19-4-H-A9, Venkata Reddy Colony,
Opp Big Bazzar, STV Nagar, Tirupati.
(Owner of the suzuki Access 125 Motor cycle bearing No. AP03 BT- 5044)
పై చెప్పబడిన పిటిషనర్స్ నష్టపరిహారము కొరకు మీ పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. కనుక మీరు 22-12-2023 వ తేదిన ఉదయం 10.30 గం॥లకు పై తెలపబడిన కోర్టు యెదుట వకీలు ద్వారా గాని లేదా స్వయంగా గాని హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షములో తీర్మానించబడును.
**R. VENKATADRI,**
**ADVOCATE FOR PITITIONERS**

---

**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR**
**A.S. NO. 16 OF 2023**
**O.S. NO. 25 OF 2015 of Junior Civil Judge, Nagari**
**BETWEEN:**
Smt. R.A. Manjula ....Appellant
AND
Balineni Vijaya & Others ...Respondents
**NOTICE TO THE RESPONDENT No. 7:**
**R7:** Smt. Prameela, W/o Late Bhaskar Naidu, Residing at Plot No.1-153, L.S.Nagar, Thummalagunta Road, Tirupati.
Please take notice that, the appellant filed the appeal against you and others before above Hon'ble court and the appeal is posted to 29/01/2024 for your appearance. So, please take notice by way of publication and to be attend on 29/01/2024 at 10.30A.M. before the above Hon'ble court either in person or through your advocate, failing which the matter will be decided exparte against you on your absence.
This is the order of this Hon'ble court.
**Sd/- N. MURUGESHAN REDDY**
**ADVOCATE, PUTTUR.**